నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# కామారెడ్డి

మంగళవారం 14 నవంబర్ 2023 | KAMAREDDY | పేజీలు : 8
TUESDAY, NOVEMBER 14, 2023 | | PAGES




స్పీకర్‌కు ఏకగ్రీవ తీర్మాన కాపీని అందజేస్తున్న మహిళలు

# మేమంతా మీ వెంటే..

- స్పీకర్‌కు రోజురోజుకూ పెరుగుతున్న మద్దతు
- గ్రామాల్లో ఏకగ్రీవ తీర్మానాల జోరు
- బీఆర్ఎస్‌లోకి భారీగా వలసలు

**నియోజకవర్గంలో** స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డికి రోజురోజుకూ మద్దతు పెరుగుతున్నది. కులసంఘాలు, వివిధ వర్గాల ప్రజలు స్పీకర్ వెంటే ఉంటామంటూ ఏకగ్రీవ తీర్మానాలు చేస్తున్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారు.

వివరాలు 7లో



అర్హులైన మహిళలకు సౌభాగ్యలక్ష్మి



# ఆమెకు ఆదరణ..

8లో..

- మ్యానిఫెస్టోలో చేర్చిన బీఆర్ఎస్
- నెలకు రూ.3వేల భృతి ఇస్తామని ప్రకటన
- హర్షం వ్యక్తం చేస్తున్న మహిళాలోకం

**ఆకాశంలో సగం,** అవనిలో అర్ధభాగమైన ఆమె సంక్షేమం, అభ్యున్నతికి విశేషంగా కృషి చేస్తున్నది బీఆర్ఎస్. బీడీ కార్మికులు, ఒంటరి మహిళలకు ఆసరాగా నిలుస్తూ, పేద కుటుంబాల్లో ఆడబిడ్డల వివాహానికి కల్యాణలక్ష్మి, షాదీముబారక్‌తో సాయం అందిస్తున్నది. మహిళా సంఘాల సభ్యులకు రుణాలు మంజూరు చేస్తూ వారి ఆర్థిక సాధికారతకు చేయూతనిస్తున్నది. గర్భిణులకు ఆరోగ్యలక్ష్మి, బాలింతలకు కేసీఆర్ కిట్, ఆరోగ్య పరిరక్షణకు ఆరోగ్య మహిళ పథకాలను అమలు చేస్తున్నది. ఉద్యోగాలు, రాజకీయాల్లో రిజర్వేషన్లు కల్పిస్తున్నది. ఏ రంగంలో చూసినా అధిక ప్రాధాన్యమిస్తూ మహిళా సంక్షేమ సౌరభాన్ని చాటుతున్నది. ఆడబిడ్డలను అన్నివిధాలా అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో పదేండ్లలో బీఆర్ఎస్ అమలు చేసిన సంక్షేమ పథకాలు దేశానికే స్ఫూర్తిగా నిలిచాయి. తాజాగా మరో వినూత్న పథకాన్ని బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోలో పొందుపర్చింది. సౌభాగ్యలక్ష్మి పేరిట అర్హులైన మహిళలకు నెలకు రూ.3వేల చొప్పున జీవనభృతి ఇస్తామని ప్రకటించింది. బీఆర్ఎస్ అధినేత ప్రకటించిన సౌభాగ్యలక్ష్మి పథకంపై మహిళా లోకం హర్షం వ్యక్తం చేస్తున్నది.

## ఉమ్మడి జిల్లాలో 38 నామినేషన్ల తిరస్కరణ

నిజామాబాద్ 102, కామారెడ్డి 83 చెల్లుబాటు

| | నిజామాబాద్ | కామారెడ్డి |
|---|---|---|
| మొత్తం నామినేషన్లు | 128 | 95 |
| తిరస్కరణ | 26 | 12 |
| చెల్లుబాటు | 102 | 83 |

-2లో..

-వివరాలు 6 లో..

# ప్రతిపక్షాలకు జెండా లేదు.. ఎజెండా లేదు

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జాజాల సురేందర్



- 15న నిర్వహించే సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయాలి
- పదేండ్లలో నియోజకవర్గంలో ఎంతో అభివృద్ధి
- రైతులకు అండగా నిలుస్తున్న రాష్ట్ర ప్రభుత్వం
- ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్

**పదేండ్లలో** నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందని.. ఎక్కడా లేని విధంగా రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తున్నదని ఎమ్మెల్యే జాజాల సురేందర్ అన్నారు. ఎల్లారెడ్డిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇక్కడ పోటీచేస్తున్న నాన్ లోకల్ అభ్యర్థులు ప్రతిపక్ష పార్టీలకు జెండా, ఎజెండా లేవన్నారు. 15న సీఎం కేసీఆర్ ఎల్లారెడ్డికి వస్తున్నారని.. సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.